జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 1,నవంబర్ 2025
www.prajajyothinews.com

# హైవేకు తొలగిన అడ్డంకులు



- ఎన్జిటిలో కేస్ విత్ డ్రా చేసుకున్న పర్యావరణవేత్తలు
- త్వరలోనే బీజాపూర్ హైవే పనులు ప్రారంభం
- చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, రామ్మోహన్ రెడ్డి

వివరాలు 8లో..



## వరద కాలువలు ఆక్రమిస్తే..
# చర్యలు తప్పవు

వరద కాలువలలో పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

చిన్న గోల్కొండలో హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం అందించిన స్కూల్ విద్యార్థులు

శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ, చిన్న గోల్కొండలో హైడ్రా కమిషనర్ పర్యటన

ఔటర్ రింగ్ రోడ్ అండర్ పాస్ లను, నరసింహ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) వరద కాలువలు,చెరువులు, కుంటలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన, పెద్ద గోల్కొండ చిన్న గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ అండర్పాండ్ పరిశీలించి అనంతరం నరసింహ చెరువును పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నగోల్కొండ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగురోడ్డు అండర్ పాస్‌లు వరద నీటిలో మునుగుతున్నాయని తాము పాఠశాలకు వర్షాకాలం వెళ్లలేకపోతున్నామని విద్యార్థినులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు పాఠశాల విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ బస్సులో తాము స్కూల్‌కు వెళ్తామని ఇటీవల తాము ప్రయాణిస్తున్న బస్సు అండర్‌పాస్ కింద నీటిలో ఆగిపోవడంతో ఇబ్బంది పడ్డామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ అండర్ పాస్‌లన్నిటి

9లో..

## చిన్నారులకు, మహిళలకు రక్షణ కల్పించడమే
# భరోసా లక్ష్యం

- 4 కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 33 భరోసా సెంటర్లు
- రానున్న రోజుల్లో అన్ని జిల్లాలలో భరోసా సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి
- శంషాబాద్ లో భరోసా సెంటర్ ప్రారంభించిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి

3లో..



# రైతులందరూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రైతులు పండించిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- మల్కారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం
- 2.20 కోట్ల నిధులతో 2 గోడౌన్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

4లో..



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** ఇందిరాగాంధీ సేవలు ఈ దేశానికి చిరస్మరణీయమని తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఇందిరాగాంధీ విగ్రహానికి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి రెడ్డి మాట్లాడుతూ..దేశాభివృద్ధి కోసం,బడుగ,బలహీన వర్గాల ప్రజలకోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివాని కొనియాడారు. 1966లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం,పారిశ్రామికఉత్పత్తుల పతనం,ఎగుమతులు తగ్గడం,ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయనీ, వీటితో పాటు బడ్జెట్ డెఫిసిట్ పెరగడం,విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962,1965నాటి యుద్ధాలు, పాకిస్థాన్%-% చైనా కూటమి ఏర్పాటులో సైన్యంపై ఖర్చు పెంచడం వంటివీ జరిగాయన్నారు. ఇందిరాగాంధీ వీటన్నిటినీ తట్టుకుని దేశ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారనీ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ బాడి గార్డ్స్ చేతుల్లో 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీ అస్తమించారనీ అప్పుడు దేశం గొప్ప నాయకురాలిని కోల్పోయిందనీ బడుగు,మైనార్టీ ప్రజలంతా తమ 'అమ్మ'ను కోల్పోయినట్లుగా బాధపడ్డారనీ దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలని కేశవరెడ్డి ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, సురేందర్ రెడ్డి,జంగయ్య, శేఖర్,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

- -జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
- -మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం

**శామీర్ పేట్, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి)** లక్ష్మాపూర్ గ్రామంలో వట్టెం ప్రమీలకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ పూజా ముహూర్త కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం కేటాయిస్తుందని జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగన్నాథం, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నాయకులు వేణుగోపాలరావు,గుర్రం బసవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వైద్యనాథ్, లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టెల గోపి, బండి రవీందర్, సింగం సత్యనారాయణ, కొల్తూరు మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి పాల్గొన్నారు.



# ధ్యానం కొనుగోలు కేంద్రాలను రాంపూర్‌లో ఏర్పాటు చేయాలి

- -మూడు గ్రామాల రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు
- -బిఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏటా వరి,మొక్కజొన్న సీజన్ ప్రారంభంలో గతంలో రాంపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేసేవారని, ఈ సంవత్సరం కోతలు విధించడంపై బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండిపడ్డారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ యువ నాయకులు రాంపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం మాజీ చెర్మన్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందనీ రాంపూర్‌లో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రతి ఏటా జరిగే వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే జాప్యం చూస్తున్నారనీ వారు రైతుల పాలిటి బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. రాంపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే రాంపూర్ గ్రామంతో పాటు జంగారెడ్డి పల్లి,మెదక్ పల్లి చంద్రధన గ్రామాలకు అనుకూలంగా ఉంటుందని వెంటనే రాంపూర్ గ్రామంలో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అయినప్పటికీ రాంపూర్ లో ఏర్పాటు చేయకపోవడంపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మూడు గ్రామాల రైతులకోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాంపూర్ లో ఏర్పాటు చేస్తే రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర వద్ద విక్రయించడానికి అవకాశం లభిస్తుందన్నారు. లేని యడల రైతుల కోసం ఎంతటికైనా పోరాడుతామని బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికెల యాదయ్య,బిఆర్యస్ యువ నాయకులు చిల్లం శేఖర్ ముదిరాజ్,రొయ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# నవంబర్ 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవాలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** దేశవ్యాపిత జర్నలిస్టుల హక్కుల ఉద్యమంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఐఎఫ్ డబ్ల్యూజే 75వ వార్షికోత్సవాలు వజ్రోత్సవాలు నవంబర్ 4వ తేదీ నుంచి వారం రోజుల పాటు రాష్ట్వ్యాప్తంగా జరపాలని నిర్ణయించినట్లు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌టీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరే షన్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఈ ఉత్సవాలను ఘనంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తొలి జర్నలిస్టుల యూనియన్ గా ప్రసిద్ధిగాంచిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్థాపించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా జర్నలిస్టులకు, ఇతర మీడియా సంస్థల ఉద్యోగులకు వారు వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘం చరిత్ర, సుదీర్ఘ పోరాటాలు వాటి ఫలితాలను ఈ తరం జర్నలిస్టులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. జర్నలిస్టుల హక్కులు పూర్తిగా రక్షించబడాలని కోరు కుంటూ, ఈ ప్రతిష్టాత్మకమైన సంఘం పోరాట లక్ష్యాలను, స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. పాత్రికేయులు చురుకుగా, వృత్తిపై కృతంగా ఉంటేనే సుంక్షితమైన వాతావరణంలో జర్నలిజం వృత్తిని కొనసాగిం చగ లరని,అందుకు సంఘంతంగా ముందుకువెళ్ళేందుకు సమిష్టి సహకారం కొనసాగించాలని కోరారు. ఐఎఫ్‌డబ్ల్యూజే వజ్రోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించి జర్నలిస్టుల హక్కుల సాధనకు, సమస్యలపై జరగబోయే పోరాటాలకు పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు.



# నేను సైతం అంటూ రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్న దార్ల. హర్షవర్ధన్






**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)** భారతదేశ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ పోలీసులు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ప్రదర్శిస్తూ విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో హయత్ నగర్ కు చెందిన ఏడవ తరగతి చదువుతున్న దార్ల హర్షవర్ధన్ అనే విద్యార్థి ఇటీవల రజాకర్ అనే తెలుగు సినిమాను టీవీలో చూసి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పదనాన్ని తెలుసుకొని ఆయన అభిమానిగా మారిపోయాడు. అక్టోబర్ 31 నాడు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా జాతీయ జెండాను చేత పట్టుకొని పోలీసులతో పాటుగా రన్ ఫర్ యూనిటీలో పాల్గొన్నారు. ఇదంతా గమనించిన పోలీసులు హర్షవర్ధన్ దేశభక్తికి ముచ్చట పడ్డారు. వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఆ విద్యార్థిని దగ్గరకు తీసుకొని అభినందిస్తూ పెద్దయ్యాక ఏమవుతావు అంటూ ప్రశ్నించగా పోలీసు అవుతానంటూ సమాధానం చెప్పాడు. ఇలాంటి దేశభక్తి ప్రతి విద్యార్థిలోనూ చిగురించాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేటి విద్యార్థులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.

# నూతన ఎమ్మార్వో సుచరితను కలసిన కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట్, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మండల ఎమ్మార్వో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుచరితను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం,తూము వేణుగోపాలరావు, జగన్ గుడా మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, గుర్రం బసవరెడ్డి, దామోదర్ రెడ్డి,మర్యాల వీరేశం,తునికి వెంకటేష్,కటికల గోపి, వైద్యనా థ్,వీరేశం,బండి రవీందర్,సుధాకర్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రావి నారాయణరెడ్డి కాలనీ -2లో ఘనంగా ఏఐటీయుసి 106 వ వ్యవస్థాపక దినోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 లో శుక్రవారం ఏఐటీయుసి106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఏఐటీయుసి అబ్దుల్లాపూర్ మెట్టువ ండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఏఐటీయుసి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఏఐటీయుసి ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు సాధించిన విజయాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కార్యదర్శి అజ్మీరా హరి సింగ్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, బికెఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు,:- ఈశాల నరసింహ, గద్దం నరసింహ, ఈశ్వరయ్య, ధూపం మధు, నన్నేసాబ్, బండి వెం కటయ్య, గోరిమియా, లింగయ్య, శ్రీను, బిచ్చు నాయక్, లాలప్ప, వట్టి నవనీత, నీలా, కావేరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవులకు అండగా పోరాడేది ఏఐటీయూసీ

**-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**

**శంషాబాద్ లో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** కష్టజీవులకు అండగా పోరాడేది ఏఐటీయూసీ అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పేర్కొన్నారు. ఏఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు అధ్యక్షత శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొని జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ 106 సంవత్సరాల కింద 1920 అక్టోబర్ 31న భారతదేశంలో ఏఐటియుసి ఆవిర్భవించింది అని పర్వతాలు తెలిపారు. ఆనాటి నుండి కార్మికులకు అండగా కష్టజీవులకు అండగా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నదని పర్వతాలు తెలిపారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలు పెంచాలని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి నిరంతరం పోరాడుతూనే ఉందని ఆయన అన్నారు. ఏఐటియుసి సంఘంలో కార్మికులు చేరి తమ కోరికల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకరాజు, అధ్యక్షుడు నరేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

**-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం**

**-బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**




**బాలానగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ముస్లిం సోదరుల పుణ్య ప్రార్థనల సందర్భంగా, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ నాయకులు, సిద్దిపేట మునిసిపల్ చైర్మన్ రాజా నర్సు వారి పరిశీకుల బృందం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభాత్ నగర్ మస్జీద్ల వద్ద, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హిందూ, ముస్లిం తేడాలేమీ లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అలాగే స్థానిక ముస్లిం మతపెద్దలు, ప్రజలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, రాబోయే ఉపఎన్నికలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తామని తెలిపారు.

# చెక్ డ్యామ్ తెగిపోయినా మరమ్మత్తులు చేపట్టని అధికారులు



**శామీర్ పేట్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామ పరిధిలోని దుబ్బకోలు వద్ద గల చెక్ డ్యాం మరమ్మతులు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. గత ఏడాది నుంచి చెక్ డాం మరమ్మత్ కోసం అధికారులకు దరఖాస్తు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని వర్షాలకు చెక్ డాం పూర్తిగా తెగిపోయి నీరు వృధాగ వెళుతున్నందున మరమ్మతు పనులు చేసి నీటిని ఆపటానికి తగు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెక్ డ్యాము మరమ్మతు చేసేలా చూడాలని ఉద్దెమర్రి రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షులు అంజనేయులు, పలువురు రైతులు కోరారు.

**రైతులకు మేలు చేయండి**

చెక్ డ్యాంమ్ మరమ్మతులు చేపట్టడం వల్లే నీటి నిల్వ వల్ల పంటలకు సాగు నీరు అందుతుందని ఉద్దెమర్రి రైతు టేకుల గోపి రెడ్డి అన్నారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు



దుబ్బకోలు వద్ద చెక్ డ్యామ్ తెగిపోయి నీరు వృథాగా పోతుందని, రైతులకు సాగునీరు అందించేందుకు చెక్ డ్యామ్ కు మరమ్మతులు చేపట్టి నీటిని ఆపినట్లయితే రైతులకు మేలు చేసినట్లు అవుతుందన్నారు.

# చిన్నారులకు, మహిళలకు రక్షణ కల్పించడమే భరోసా లక్ష్యం

**-4 కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 33 భరోసా సెంటర్లు**

**-రానున్న రోజుల్లో అన్ని జిల్లాలలో భరోసా సెంటర్లు ఏర్పాటు చేస్తాం**

**-తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి**

**-శంషాబాద్ లో భరోసా సెంటర్ ప్రారంభించిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి**








**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** చిన్నారులకు, మహిళలకు రక్షణ కల్పించడమే భరోసా లక్ష్యంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ జోన్ డిసిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన భరోసా సెంటర్ ను శుక్రవారం అడిషనల్ డిసిపి ఉమెన్ సేఫ్టీ వింగ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతితో కలిసి తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు చిన్నారుల భద్రత కొరకు భరోసా సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2016 సంవత్సరంలో మొదట హైదరాబాదులో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4 కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 32 భరోసా సెంటర్ ఉన్నాయని, ఈరోజు శంషాబాద్ తో ప్రారంభించిన దానితో 33వ సెంటర్ అన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిలో కౌన్సిలింగ్ ఇచ్చేందుకు భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో భరోసా సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ భరోసా సెంటర్లో ఎంతో అనుభవిజ్ఞులైన వ్యక్తులు ఉంటారని, నేరాలకు గురైన మహిళలు, చిన్నారులకు దీని ద్వారా తొందరగా న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతుంది అన్నారు. పోలీస్ స్టేషన్లో కాకుండా ఒక స్నేహపూర్వకమైన వాతావరణంలో ఈ భరోసా సెంటర్ ఉంటుందని అన్యాయాన్ని గురైన వారు వారు ఎలాంటి మొహమాటానికి పోకుండా వారి సమస్యలను వీరికి తెలియజేస్తే న్యాయం చేస్తారన్నారు. భరోసా సెంటర్ ఏర్పాటు చేయడంలో సహకరించిన బిపిజి గ్రూప్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, ఆర్జీఐఏ సిఐ బాలరాజు, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమైన బొబ్బ నవతారెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ విద్యా నగర్ కాలనీ లో శేరిలింగంపల్లి బీ. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయటంజరిగినది. బొబ్బ నవత రెడ్డి నవంబర్ 2 వ తేదీనాడు బీ. ఆర్. ఎస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అందరూ సంఘీ భావం తెలపడం జరిగినది. బొబ్బ నవత రెడ్డి చేరికతో పార్టీ బలోపేతం అవుతుందని ,రాబోయే కాలం లో శేరిలింగంపల్లి లో బీ. ఆర్. ఎస్ పార్టీ జెండా ఎగరేస్తాం అని నాయక ులు అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగినది. నవంబర్ 2 వ తేదీ ఉదయం 11.00 గంట లకు బీ. ఆర్. ఎస్ భవన్ లో కేటీఆర్ ఆధ్వర్యంలో జాయినింగ్ కార్యక్రమం ఉంటుం దని, కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని బొబ్బ నవతారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సామ వెం కట్ రెడ్డి, కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ శర్మ, పురుషోత్తం యాదవ్, పరినంది శ్రీకాంత్, మల్ల రెడ్డి, సంగారెడ్డి, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ప్రకాష్, రాజన్న, రమేష్, రామకృష్ణ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, భిక్షపతి, సలీం, గౌస్, చందర్ రావు, అనంత రెడ్డి, సంతోష్, ప్రమోద్, గిరి, అఫ్సర్, చిన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలి

**-రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్ గౌడ్**

**హైదర్ గూడలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు**

**పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్ గూడలో బిజెపి చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమం పటేల్ చౌరస్తా హైదర్ గూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూ పాల్ గౌడ్, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, హాజరై పటేల్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర సమరయోధుడు ఉక్కుమనిషి, రైతు ఉద్యమకారుడు అన్నారు. మొదటి ఉప ప్రధాని హెూంశాఖ మాత్యులు 560 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. నైజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థనన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనత వారికే దక్కిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ శివరాంపల్లిలో స్థాపించి దేశానికి ఐపీఎస్ అధికారులను అందించే సంస్థ మన దగ్గరనే ఉండడం ఎంతో గర్వకారణమని అన్నారు. పటేల్ యొక్క ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుధాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్, జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్, ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ, మల్లారెడ్డి, జయానాథ్ రెడ్డి, రమేష్, రాజు, వెంకట్ రెడ్డి వాసు, జగన్, వనిత రెడ్డి, ఉమ, సరిత, గాయత్రి, అనిల్, మణికంట, శ్రీకాంత్ చారి, సాయి యాదవ్, నరేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్, సహదేవ్ రెడ్డి, వినయ్ రెడ్డి, పాండు, రవీందర్ రెడ్డి, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రైతులు పండించిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- మల్కారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం**

**- 2.20 కోట్ల నిధులతో 2 గోడౌన్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** రైతులందరూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద శుక్రవారం పిఏసిఎస్ చైర్మన్ ప్రభుసార్ తో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించి, అనంతరం 2 కోట్ల 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే 1500 మెట్రిక్ టన్నులు నిలువ ఉండేలా, 2 గోడౌన్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంటు 2 లక్షల వరకు రుణమాఫీ ఇలాంటివి తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. వానకాలం 2025-26 సంవత్సరం గాను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. రైతులందరూ వారు పండించిన వరిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకుంటే ఏ గ్రేడ్ క్వింటాలకు 2389, బి గ్రేడ్ క్వింటాలకు 2369 ధరకు కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ కూడా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వడ్లకు సంబంధించిన డబ్బులను దళారులతో సంబంధం లేకుండా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు కొత్త కురుమ సత్తయ్య, చిన్న గోల్కొండ పిఏసిఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, దండు ఇస్తారి, యాదగిరి రెడ్డి, జగన్ గౌడ్, రమేష్ యాదవ్, రామ్ గోపాల్, శ్రీనివాస్, సిద్దేశ్వర ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, దర్గా సత్తయ్య, కిట్టు, దేవేందర్, నీళ్ల శ్రీధర్ గౌడ్, కుమార్ గౌడ్, మల్లేష్, సహకార సంఘం బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం



**కూకట్ పల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** వర్క్‌షాప్ కి వెళ్లి వస్తానని చెప్పిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన ప్రకారం.. కోమటి బస్తీ నివసితుడు మినుగా సాయి కుమార్ (49), అనే వ్యక్తి ఈనెల 10వ తేది నుంచి కనిపించకుండా పోయాడని ఆయన కుమారుడు సంపత్ కుమార్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు మాదిరిగానే 10వ తేదీన వర్కుషాప్ కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన సాయి కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం చుట్టుపక్కల బంధువుల దగ్గర ఎంతగానో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తన తండ్రి ఆచూకీ కనుక్కోవాలని కోరుతూ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంపత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు.

# నామాలగుండు శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన వైభవంగా వార్షికోత్సవం



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** నామాలగుండు శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఓలో ప్రతిష్టించిన 48 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాంనకు 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు మాజీ చైర్మన్ కాంచన రాము బృందం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా స్వామివారికి గజమాల, తమలపాకుల మాల, వడమాల సమర్పించి, కొత్త వస్త్రాలను సమర్పించడం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందారు. అర్చకులు ప్రణవ్ కుమార్, ప్రశాంత్ పంతులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డి. చందర్ , మాజీ చైర్మన్ కాచం రాము , చంద్రమౌళి , గజమాల దాత భాస్కరాచారి పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ కాచం రాము మాట్లాడుతూ “నామాలగుండు శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం భక్తుల ఆరాధనకు కేంద్రమై, ప్రతి సంవత్సరం జరిగే ఈ వార్షికోత్సవం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందం ఇస్తుంది” అని తెలిపారు.

# శిల్పారామములో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ హస్తకళ ఉత్పత్తుల ప్రదర్శన



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా నిర్వహిస్తున్న గుజరాత్ హస్తకళా ఉత్పత్తులు అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బండిని చీరలు, పటోళ్ల చీరలు, కార్పెట్స్, తోలు బెల్టులు, బ్యాగ్లు, మరెన్నో ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. శుక్రవారం శ్రీకాకుళం నుండి విచ్చేసిన నాట్య గురువులు శ్రీమతి శైలజ శిష్య బృందం మూషిక వాహన, వాణి గణపతి, పుష్పాంజ లి, శివోహం, కదిలే నర్సింహుడు, జయ జనార్ధన, ఆత్మరామా, వందేహం, భావములోన, ఓం సర్వాణి, గోవిందనామాలు, అదిగో అల్లదిగో, లలిత హారతి, కొలువైతివరంగశాయి అంశాలను తేజేశ్వర్ రావు, కీర్తన, డింపుల్, పూజిత, విమల, త్రయంతీ, ప్రణవి, హమాన్య మలర్, ఢిల్లేశ్వరి, గుణీశ, ధన్విక, అంజనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## రాష్ట్రప్రతి భవన్‌లో ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవ వేడుకలు

**విద్యార్థుల నృత్యప్రదర్శన చూపర్లను ఆకట్టుకున్నాయి**

**జాతీయస్థాయి వేడుకలలో పాల్గొనడం మాపాఠశాలకు గర్వకారణం**

**నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** రాష్ట్రపతి భవన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొని "ఐక్యతలో వైవిధ్యం" అనే అంశంపై అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసి అందరి హృదయాలను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జయప్రకాశ్ నారాయణ హాజరై, తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో విద్యార్థులను ప్రేరేపించారు. అలాగే రాష్టప్రతి నిలయం మేనేజర్ డాక్టర్ రజినీ ప్రియ హాజరై, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ప్రతిభను అభినందించారు. నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ"ఇలాంటి జాతీయ స్థాయి వేడుకల్లో మా విద్యార్థులు పాల్గొనడం మా పాఠశాలకు గర్వకారణం" అని తెలిపారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్ఫూర్తితో, ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యతా వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ఘన నివాళులు



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ ప్రగతికి, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు. ఆమె చూపిన ధైర్యం, నాయకత్వం నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకంఅని అన్నారు. దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ఆమె చేసిన కృషిని ఎప్పటికీ మరువలేము అని తెలిపారు. అదేవిధంగా, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ త్యాగం, సేవలను ప్రతి భారతీయుడు గౌరవంగా గుర్తు చేసుకోవాలి తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడవడం నిజమైన నివాళి అవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, టిటియుసి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు.

## పేదల కోసం జీవితాంతం పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ

**ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జంపన ప్రతాప్.**



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి పంపు హౌస్ సమీపం లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జంపన ప్రతాప్ నేతృత్వంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ పేదల సంక్షేమం కోసం జీవితా ంతం కృషి చేసిన నాయకురాలు, మన దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీని స్మరిం చుకుంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆమె 41వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా యాదవ్, యాదగిరి, సత్యనారాయణ, వాసు గౌడ్, పవన్, రాజు, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చేసిన సేవలు చీరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం గరీభి హటావో అన్న నినాదం తీసుకువచ్చారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేపట్టిన సంస్కరణలు విప్లవత్మక నిర్ణయాలు దేశ అభివృద్ధిలో ఆదర్శనీయంగా నిలుస్తున్నాయన్నారు. పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన మహా వ్యక్తి మాజీ ప్రధాని ఇందిర గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పాండు గౌడ్, పడాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, బుర్ల మహేష్, ఎండి ఖలీద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివి

**మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**మూడుచింతలపల్లి లో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు**



**శామీర్ పేట్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇరువురి నేతల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ..దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు గొప్పవని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండి జగన్నాథం, జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ తూము వేణుగోపాలరావు, కిసాన్ సెల్ మున్సిపల్ అధ్యక్షులు బసవ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరేశం గుప్త,మాజీ యువజన అధ్యక్షులు కటికల వైద్యనాథ్, ఉద్దెమర్రి గ్రామ శాఖ అధ్యక్షులు తుంకి వెంకటేశం, పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మాపూర్ కటికల గోపి, కొల్తూర్ మాజీ సర్పంచ్ శిల్ప యాదగిరి , గ్రామ శాఖ సీనియర్ నాయకులు బండి రవీందర్, ఆర్ హరిబాబు మరియు బాలకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శం

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు**




**చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** దేశ యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శంగా నిలిచారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం స్వతంత్ర సమరయోధుడు దేశ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత దేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ హెూంశాఖ మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సంస్థానాలను విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అమోఘమైందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, అత్తెలి మధుసూదన్ రెడ్డి, చీర శ్రీనివాస్ యాదవ్, పెద్దొల్ల కృష్ణ, పిసారీ శ్రీకాంత్, పలుగుట్ట బాలయ్య, ఆలూరు కృష్ణ, మల్గారి మధుకర్ రెడ్డి అల్లాడ అభిషేక్ రెడ్డి పాగా వెంకటేష్ చాకలి శ్రీనివాస్ జై సింహారెడ్డి పురుషోత్తం రెడ్డి దామోదర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ రన్ లో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు

**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నగర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుండి ఫీవర్ హాస్పిటల్ జంక్షన్ వరకు "యూనిటీ రన్" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు .దేశ సమైక్యత, ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన ఈ రన్‌లో పెద్ద ఎత్తున విద్యార్థులు, పోలీసు అధికారులు, జర్నలిస్టులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరఫున రాష్ట్ర అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి మున్నూరు చందు, సభ్యుడు ప్రశాంత్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన త్యాగాలు, నాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని జర్నలిస్టులు పేర్కొన్నారు. యూనిటీ రన్ ద్వారా దేశ ప్రజల్లో ఐక్యత, సామరస్య భావాలను పెంపొందించాలనే సందేశం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.



# క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు

## - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** పుట్టిన ప్రతి మనిషికి మరణం తప్పదని, మరణించిన వ్యక్తికి సాంప్రదాయబద్ధంగా చివరి వీడ్కోలు పలికే ప్రదేశమే స్మశానవాటిక (గ్రేవ్ యార్డ్) అని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన బన్సీలాల్ పేటలోని బోయగూడ క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్‌లో నవంబర్ 2వ తేదీన జరగనున్న ఆల్ సోల్స్ డే కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ "తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, బంధువుల అంత్యక్రియల కోసం స్మశానవాటికలకు వచ్చే ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో అన్ని మతాలకు చెందిన గ్రేవ్ యార్డ్‌లలో కనీస వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాం. అంతిమ వీడ్కోలు పలికేందుకు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకూడదనేది నా ప్రధాన ఆలోచన అన్నారు. బోయగూడ క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ అభివృద్ధి కోసం తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 1 కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో కాంపౌండ్ వాల్, రోడ్డు నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అదనంగా కమిటీ సభ్యులు గ్రేవ్ యార్డ్‌లో టాయిలెట్స్ నిర్మించాలంటూ చేసిన విజ్ఞప్తిపై, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు నాణ్యతతో సాగేందుకు కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. నవంబర్ 2న జరగనున్న ఆల్ సోల్స్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ప్రార్థనల కోసం వచ్చే ప్రజలకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, పాస్టర్లు ఆరోగ్యం జయరాజ్, గ్రేవ్ యార్డ్ ప్రతినిధులు జయరాజ్, జ్యుట్ పాల్, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, శ్రీకాంత్ రెడ్డి, రమణ, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు శామ్యూల్, ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్. అభ్యర్థికే భారీ మెజారిటీ వస్తుంది

## - ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ధీమా



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఘన విజయం సాధిస్తారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన యూసుఫ్‌గూడా డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీల్లో మాగంటి సునీతకు మద్దతుగా విస్తృత స్థాయి పాదయాత్ర నిర్వహించారు. పార్టీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఓటు బీ.ఆర్.ఎస్. అభ్యర్థికే వేయాలని ప్రజలను పద్మారావు గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జూబ్లీ హిల్స్ ప్రాంత ప్రజలతో నాకు చిరకాల పరిచయం ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీ.ఆర్.ఎస్. ప్రభుత్వమే అందించింది. మాగంటి సునీత గెలిస్తే అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుంది. జూబ్లీ హిల్స్ ప్రజలు ఈ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్.కు భారీ మెజారిటీతో విజయాన్ని అందిస్తారు" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో పార్లమెంట్ సభ్యులు రవిచంద్ర, శాసనసభ్యులు పాడే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీ.ఆర్.ఎస్. యువనేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, యూసుఫ్‌గూడా కార్పొరేటర్ రాజ్‌కుమార్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పాదయాత్రకు స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అనేక మంది మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని "మాగంటి సునీత విజయం సాధించాలి" అంటూ నినాదాలు చేశారు.

# బీజేపీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి

## - బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ, 1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ, జనహృదయాలను గెలుచుకుంటూ సాగిన పాదయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, సేవాభావంతో ఉన్న అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు నిజమైన అభివృద్ధి కోరుకుంటే కమలం గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహరాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభభాయ్ పటేల్.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** భారత దేశ ఉక్కు మనిషి, దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం సెంటర్ పాయింట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటర్ పాయింట్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, జంపన ప్రతాప్ పాల్గొని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ..దేశ సమగ్రతను కాపాడడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే మన దేశం ఒకే జాతీయత కింద ఏకతా సాధించ గలిగిందని జంపన ప్రతాప్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల విశ్వనాథ్, మద్ది భాస్కర్ రెడ్డి, తులసి ప్రకాష్‌రావు, శరత్, నరహరి, అజార్, జైరాం, కృష్ణ, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ రన్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిటీ రన్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఓస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుండి ప్రారంభమైన ఈ రన్ ఫీవర్ హాస్పిటల్ జంక్షన్ వరకు సాగింది. జాతీయ ఏకతకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు, విద్యార్థులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సోమా రామ్ మోహన్, ఎన్.ఎస్. అజయ్ నాయుడు, కైలాష్‌సాయి కుమార్, టీవీ కుమార్ రాజు తదితరులు పాల్గొని రన్‌కు తోడ్పాటు అందించారు. నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, ఐక్యత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాత్ర వహించాలి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది, సావ వాజిక సంస్థలు, జర్నలిస్టులుహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూనిటీ ఫర్ రన్ కార్యక్రమం విజయవంతం

## టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్ యువతకు ప్రేరణగా



**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "యూనిటీ ఫర్ రన్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఈస్ట్ జోన్ పోలీసులు సమన్వయం చేశారు. ఓయ నా ఆర్ట్స్ కాలేజీ నుండి ఫీవర్ హాస్పిటల్ జంక్షన్ వరకు విప్రో ప్రోగ్రాంలో భాగంగా నిర్వ హించిన ఈ రన్‌లో పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, పౌరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్ హాజరై, యువతను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. "శారీరకంగా, మానసికంగా బల ంగా ఉండడం వల్లనే దేశానికి ఉపయోగపడే పౌరులమవుతాము. పోలీసుల క్రమ శిక్షణ, సేవా తత్పరత మనందరికీ ఆదర్శం కావాలి" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పో లీసు అధికారులు మాట్లాడుతూ, ఈ రన్ కార్యక్రమం దేశ ఏకతా, సోదరభావం, క్రమ శిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని విభాగాల పోలీసులు సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ, ఏసీపీలు, పోలీసు శాఖ వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టులో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)** రాచకొండ కమిషనరేట్ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మొదటి ఉప ప్రధాని,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు,స్థానిక ప్రజలు రన్ ఫర్ యూనిటీ బ్యానర్ ప్రదర్శిస్తూ వరుస క్రమంలో బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీ నుండి రామోజీ ఫిలిం సిటీ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి అందించిన సేవలను నెమరు వేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ముక్కలు చెక్కలుగా ఉన్న భారత ఖండాన్ని ఒక్కటిగాచేసి ప్రస్తుతం ఉన్న భారతదేశాన్ని సృష్టించిన మహానుభావులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. 500 పైచిలుకు స్వదేశీ సంస్థానంలో వారికి ఇష్టమైన రాజ్యాలలో కలిసిపోయి ఉంటే భారతదేశ భౌగోళిక పరిస్థితి ఎంత భయంకరంగా ఉండేదో ఊహిస్తేనే భయం కలుగుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సామ దాన భేద దండోపాయాలు ఉపయోగించి స్వదేశీ సంస్థానములను విలీనం చేసేందుకు కృషి చేసి సఫలీకృతమయ్యారన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు జోహార్లు అంటూ గట్టిగా నినదించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు ఎస్సైలు మాధవరావు,ప్రియాంక రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ):** సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట 142వ డివిజన్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆదేశాలతో తుకారాం గేట్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిసిసీ చైర్మన్ గంట రాజు సాగర్, సీనియర్ నేతలు జాఫర్, సుదర్శన్, కొమరమ్మ, వరలక్ష్మి, భూపతి హరి, అనంత కృష్ణారావు, గౌతమ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లి గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**- మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్**



**మహేశ్వరం, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి)** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 జయంతి కార్యక్రమం గుమ్మడవెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణు గౌడ్ నాగటి రాజు సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ సీనియర్ నాయకులు గడిగే మహేందర్ గడిగే శ్రీనివాస్ ఏ కుల లింగం సీముంతల మహేందర్ గ్రామ పెద్దలుపల్స దర్శన్ గౌడ్ గౌని మల్లేష్ తాళ్ల యాదగిరి పూల ముని కుమార్ ఇంకా కామాటి నరసింహ యాదగిరి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్**



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి )** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేసింది. గత పదేళు ్లగా నియోజకవర్గ అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నారు అని అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ కాలనీల్లోని ప్రముఖులను కలుస్తున్నారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆర్. వి. ఎ స్. ఎస్. ఎన్ రాజు, తారంగా అపార్ట్మెంట్ అధ్యక్షుడు హరికృష్ణ వారి అనుచరులు ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ రాజు, హరికృష్ణ వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని హృదయపూ ర్వకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడింది. స్థానికులు, ప్రముఖు లు అభివృద్ధి లేమి గురించి మళ్లీ మళ్లీ మన దృష్టికి తీసుకువస్తున్నారు. కాబట్టి ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జూబ్లీహిల్స్‌ను హైదరాబాద్‌లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం అన్నారు.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ప్రజలు నన్ను ఆశీర్వదించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కంటోన్మెంట్ అభివృద్ధి పనులను వేగంగా జరుపుతున్నాం తెలిపారు. అదే విధంగా జూబ్లీహిల్స్ ప్రజలు కూడా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళతారని నమ్ముతున్నాను అన్నారుఈ చేరికల కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకట్రాజు, రజనీకాంత్, బాపయ్య చౌదరి, మిస్బా, పుల్లయ్య, రాఘవయ్య పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వర్ధంతిని అధికారంగా నిర్వహించాలి

**మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి**

**మహేశ్వరం, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శి ధ్యాసని తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో నంది హిల్స్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారు చేసిన సేవలను జ్ఞాపకం చేసుకోవడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వర్ధంతిని అధికారం గా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ నిజాం పాలన నుండి తెలంగాణకి నిజమైన స్వాతంత్రం తీసుకొచ్చిన మహానీయుడు సర్దార్ వల్లభాయ్ పటేలని వారికి ఉక్కుమనిషిని పేరు కూడా ఉందని రాబోయే యువతరానికి పూర్తిదాయకంగా వారి చేసిన సేవలను పాఠ్యాంశాల్లో తెలియపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. యువత వారి ఆశయాలను



ముందుకు తీసుకెళ్లాలని అది మన అందరి బాధ్యతని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లిక్కికృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మన్నెం రవీందర్ రెడ్డి, దంతోజు ప్రభాకర్ చారి వల్లోజు బ్రహ్మచారి పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన హెచ్‌ఎం కు ఘనంగా వీడ్కోలు

- పదవి విరమణ పొందిన హెచ్‌ఎం నరసింహ
- నర్సింహకు ఘనంగా టీచర్ల సన్మానం, వీడ్కోలు
- ఇంచార్జ్ హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి

**యాచారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందడం సహజమేనని పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం నరసింహ అన్నారు. యాచారం జెడ్పి హైస్కూల్లో హెచ్‌ఎం గా విధులు నిర్వర్తించిన నరసింహ శుక్రవారం పదవి విరమణ పొందారు. ఆయన స్థానంలో ఇన్చార్జ్ హెచ్‌ఎంగా శ్రీదేవి బాధ్యతల్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీచర్లంతా మాట్లాడారు. నరసింహ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ప్రధానంగా భావించి ఓ వైపు విద్యార్థుల మరోవైపు పాఠశాల అభ్యున్నతికి నిరంతరం అవిశ్రాంతంగా తోడ్పాటును అందించారని ఆయన చేసిన కృషికొనియాడదగినదన్నారు.



అనంతరం పదవి విరమణ పొందిన నరసింహ..ఉద్యోగ జీవితంలో అనుభవాలు పంచుకున్నారు. టీచర్లంతా తమ విధి నిర్వహణలో సమయపాలన కలిగి ఉండాలని వృత్తిపట్ల నమ్మకంతో పనిచేయడం ముఖ్యమన్నారు. ప్రధానంగా విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించేలా పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని చెప్పారు. టీచర్లంతా ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు చెబుతూనే పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు గోవర్ధనచారి ఆనంద్ జోసెఫ్, గోపాల్, సీతారాం, లక్ష్మయ్య భోజయ్య, మల్లేశం విజయకుమారి, నీరజ, కళావతి, గాయత్రి కుమారి పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమవుతున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనిత ప్రభాకర్, నళిని కిరణ్.

**రహమత్ నగర్ మునిసిపల్ డివిజన్‌లో బోర్డు మాజీ సభ్యుల ఎన్నికల ప్రచారం**

**బోయిన్ పల్లి, అక్టోబర్ 31. (ప్రజజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం రహమత్ నగర్ మునిసిపల్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వపి ంచారు. ఈ ప్రచార కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, నళిని కిరణ్, ఏడో వార్డు మాజీ సభ్యు డు ప్యారా సాని శ్యామ్ కుమార్, లోక్ నాథ్ పాల్గొన్నారు. వీరు ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కొనసాగించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# హైవేకు తొలగిన అడ్డంకులు

- ఎన్జిటిలో కేస్ విత్ డ్రా చేసుకున్న పర్యావరణవేత్తలు
- త్వరలోనే బీజాపూర్ హైవే పనులు ప్రారంభం
- చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, రామ్మోహన్ రెడ్డి





**చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులకు అడ్డంకులు తొలగి పోయాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడుతూ... అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 46 కిలోమీటర్ల హైవే విస్తరణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయని అన్నారు. 1000 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది అన్నారు. అయితే పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్ లో వేసిన కేసుల కారణంగా పనులు నిలిచిపోయాయని తెలిపారు. శుక్రవారం ఉదయం చెన్నై కోర్టులో జరిగిన విచారణలో నేషనల్ హైవే అథారిటీ రోడ్డుకి ఇరువైపులా ఉన్న 950 చెట్లలో 135 చెట్లు మాత్రమే తొలగించి మిగతా చెట్లను వేరే ప్రాంతంలో నాటే నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు నివేదించింది అన్నారు. నిర్ణయాన్ని పిటిషనర్లు అంగీకరించడంతో రహదారి నిర్మాణం పై ఉన్న స్టే ఆర్డర్ను కోర్టు ఎత్తివేసిందని ఎమ్మెల్యేలు తెలిపారు. వెంటనే రోడ్డుపనులు ప్రారంభించడానికి కోర్టు అనుమతి ఇచ్చిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ముఖ్యమంత్రి నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి పనులు తక్షణమే ప్రారంభించాలంటూ ఆదేశించారని తెలిపారు. శుక్రవారం రోజు బీజాపూర్ హైవే పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. హైవే పనులు ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, బుర్ల మహేష్, నర్సింలు, నడిముల్ల మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిట్ రన్ కార్యక్రమంలో అంబర్‌పేట్ మహిళా పోలీస్ స్టేషన్ సిడి ఈ డబ్లు సిబ్బంది.




**సికింద్రాబాద్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈస్ట్ జోన్ పోలీస్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఫీవర్ హాస్పిటల్ జంక్షన్ వరకు నిర్వహించిన యూనిట్ రన్ కార్యక్రమంలో అంబర్‌పేట్ సీఐడబ్ల్యూ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సిడిపి డబ్ల్యు సిబ్బంది సుధారాణి, అనిత రెడ్డి, తేజస్వి, మనిషా పాల్గొని మహిళా శక్తి ప్రతిభను ప్రదర్శించారు. పోలీస్ శాఖతోపాటు పలు విభాగాల అధికారులు, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు , విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు ఈ ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం



**యాచారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులంతా సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు. 33 కెవి గున్గల్ సబ్ స్టేషన్ పరిదిలో 11 కేవి తిరుమల డైరీ ఫీడర్, 33 కెవి నంది వనపర్తి సబ్ స్టేషన్ పరిదిలో 11 కేవి నంది విలేజ్ ఫీడర్ లలో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపుతో నేడు కరెంటు సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ శుక్రవారం తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలోని గృహాలకు, కోళ్ల ఫారాలకు, ఫంక్షన్ హాళ్లకు, పెట్రోల్ పంపులకు, రైస్ మిల్లులకు, హాస్పిటల్స్ కు, వ్యవసాయ పొలాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

- డీఎంహెచ్ఓ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియుద్దీన్
- శంకర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ ఏవో



**చేవెళ్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** విధి నిర్వహణలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డీఎంహెవోవో అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియుద్దీన్ అన్నారు. శుక్రవారం శంకర్పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని వైద్య సిబ్బంది పనితీరు, హాజరు పట్టిక, ఔట్ పేషెంట్, ఇన్ పేషెట్, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..., పీహెచ్సీలో జూనియర్ అసిస్టెంట్ నికిల్ పనితీరు బాగాలేదని, విధులకు గైర్హాజరవుతున్నట్లు, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవలే అతనిపై డీఎంహెచ్వోకు వైద్య సిబ్బంది ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి ఆదేశాల మేరకు పీహెచ్సీని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో పాటు జూనియర్ అసిస్టెంట్ నికిల్ ను విచారించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పమన్నారు. వైద్య సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. విచారించిన నివేదికను జిల్లా వైద్యాధికారికి నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, డాక్టర్ రేవతి ఉన్నారు.

## కపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్




**యాలాల్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు యాలాల మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ................కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్రం తీసుకు వచ్చినటువంటి ఈ యాప్ లో రైతు పంట తదితర వివరాలు నమోదు చేయాలని అలా నమోదు చేసుకుంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయమనే నిబంధన సరియైనది కాదని ఆయన విమర్శించారు. జిల్లాలో ప్రతి రైతుకు స్మార్ట్ ఫోన్ లేనివారికి,స్మార్ట్ ఫోన్లు ఉన్న సరైనటువంటి అవగాహన, నెట్,తదితర ఇబ్బందులు ఉంటాయని కాబట్టి ఈ యాప్ లో నమోదు చేయాలనే నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి ఇచ్చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసే విధంగా జిల్లా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పత్తి క్వింటాలకు 15000/వేలు రూపాయలు చెల్లించాలని పత్తి కొనుగోలు చేసిన 24 గంటల లోపల రైతు అకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులను సూచించారు. జిల్లాలో వెంటనే వీలైనన్ని ఎక్కువ చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రైవేటు పత్తి వ్యాపారం నుండి రైతులను కాపాడి మద్దతు ధర చెల్లించే విధంగా కృషి చేయాలని నాయకులు,అధికారులను సూచించారు అధిక వర్షాల వలన తెగుళ్ల వలన ఇప్పటికే పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రస్తుతము కురుస్తున్న అకాల వర్షాల వలనలిపత్తి రంగు మారిందని సాకుతో ప్రైవేట్ వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తున్నారని కాబట్టి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలి అని అన్నారు

# యాష్ టెన్నీస్ అకాడమిలో జాతీయ స్థాయి టెన్నీస్ క్రీడాపోటీలు

## విజేతలుగా గెలిచిన జాతీయ క్రీడాకారులు యశ్వవర్ధన్ సిరిపి రెడ్డి, ప్రవీణ్ వడ్డే

**శామీర్ పేట్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి)** జాతీయ స్థాయిలో నిర్వహించిన టెన్నీస్ క్రీడా పోటీల్లో హైదరాబాద్ కు చెందిన బాలుర క్రీడాకారులు యశ్వవర్ధన్ సిరిపిరెడ్డి, ప్రవీణ్ వడ్డె హెూరా హెూరి గా పోరాడి విజేతలుగా నిలిచారు. శామీర్ పేట్ లోని యాష్ టెన్నీస్ అకాడమిలో ఆల్ ఇండియా టెన్నీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 31 వరకు జాతీయ స్థాయిలో అండర్- 12 టెన్నీస్ క్రీడా పోటీలను నిర్వహించారు. కాగా ఈ టెన్నీస్ క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. కాగా చివరి రోజు జరిగిన జాతీయ స్థాయి ఫైనల్స్ టెన్నీస్ క్రీడా పోటీల్లో బాలురు అండర్-12 ఏజ్ గ్రూప్లో యశ్వవర్ధన్ సిరిపిరెడ్డి అభి అగర్వాల్ పై 6-4, 6- 2 స్కోర్ తో వరుస సెట్లలో చాంపియన్ గా గెలిచి రికార్డు సృష్టించాడు. అలాగే బాలుర క్రీడాకారుడు డబుల్స్ క్యాటగిరి టెన్నీస్ క్రీడా పోటీల్లో క్రీడాకారుడు ప్రవీణ్ వడ్డే వెస్టెంగాళ్ క్రీడాకారులు ఏకలవ్యరాయ్, అషాపుల్ లను 6-2, 6-0 స్కోర్ తో ఓడించి విజేతగా గెలిచి రికార్డు సృష్టించాడు. ఈ ఫైనల్స్ టెన్నీస్ క్రీడా పోటీల్లో విజేతలుగా గెలుపొందిన యశ్వవర్ధన్ సిరిపిరెడ్డి, ప్రవీణ్ వడ్డే క్రీడాకారులను ఆర్గనైజర్లు అభినందిస్తు ప్రశంసా పత్రాలతో పాటు షీల్డు లను బహుమతిగా ప్రధానం చేశారు.



# జోరుగా ఎన్నికల ప్రచారం.

**బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కోసం పిలుపునిచ్చిన నాయకులు.**



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్‌గూడ మునిసిపల్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, ఏడో వార్డు మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్, లోక్ నాథ్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్-7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రాజా రెడ్డి, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు ఉమేష్, వినోద్ కుమార్, నరేందర్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పద్మావతి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

**- బీజేపీ యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నగరంలోని హైదర్ గూడా పిల్లర్ నంబర్ 143 సమీపంలో ఉన్న సర్దార్ పటేల్ విగ్రహం వద్ద బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ సమైక్యత, ఏకతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన స్ఫూర్తిదాయక మార్గంలో నడుచుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి**



**మొయినాబాద్: అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** తెలంగాణలోని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కనకమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిరుపేదలకు గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను దశలవారిగా కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల సం క్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి రవిందర్రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నిరంజన్రెడ్డి, ఇందిరమ్మ కమిటీ గ్రామ అధ్యక్షుడు కురుమ రాములు, మర్రి వంశీదర్రెడ్డి, గుర్రాల భాస్కర్, వనజ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**వరద కాలువలలో పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**చిన్న గోల్కొండలో హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం అందించిన స్కూల్ విద్యార్థులు**

**శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ, చిన్న గోల్కొండలో హైడ్రా కమిషనర్ పర్యటన**

**ఔటర్ రింగ్ రోడ్ అండర్ పాస్ లను, నరసింహ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** వరద కాలువలు,చెరువులు, కుంటలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన, పెద్ద గోల్కొండ చిన్న గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ అండర్పాండ్ పరిశీలించి అనంతరం నరసింహ చెరువును పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నగోల్కొండ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగురోడ్డు అండర్ పాస్‌లు వరద నీటిలో మునుగుతున్నాయని తాము పాఠశాలకు వర్షాకాలం వెళ్లలేకపోతున్నామని విద్యార్థినులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు పాఠశాల విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ బస్సులో తాము స్కూల్‌కు వెళ్తామని ఇటీవల తాము ప్రయాణిస్తున్న బస్సు అండర్‌పాస్ కింద నీటిలో ఆగిపోవడంతో ఇబ్బంది పడ్డామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ అండర్ పాస్‌లన్నిటి పరిస్థితి ఇలాగే ఉంటుందని.. వర్షం పడితే ఇబ్బందిగా పరిణమిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ వరద కాలువల్లో పూడికను తొలగించి సరైన విధంగా నిర్వహిస్తే ఈ సమస్యకు పరిష్కారం చూపవచ్చునని, వెంటనే ఈ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ అధికారులకు ఆదేశించారు. వరద కాలువలను ఆక్రమణలను త్వరలోనే తొలగిస్తామని అన్నారు. వరద కాలువల ఆక్రమణ వల్లే వరద నీరంతా ఔటర్ రింగ్ రోడ్ అండర్స్ కిందికి చేరి నీరు వెళ్లకుండా ఇబ్బంది కలుగుతుందని ఈ సమస్య పునరుద్ధం కాకుండా పూడిక తీసి వరద నీరు పోయే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వరద కాలువలను ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.o

# అన్ని వర్గాల సామాజిక న్యాయం కాంగ్రెస్ ధ్యేయం

**-రాష్ట్రమంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ఎంపికపై హర్షం**

**-మైనార్టీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి**

**- వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ ఎం.ఎ.అజీజ్**



**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ ఎం. ఏ.అజీజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్‌లోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అజారుద్దీన్‌ని మంత్రిగా నియమించడం పట్ల ముస్లిం మైనార్టీలకు శుభ సూచకమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరుతో ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పడానికి ప్రభుత్వ క్యాబినెట్‌లోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అజారుద్దీన్‌ని మంత్రిగా నియమించడమే దానికి నిదర్శనమన్నారు. గతంలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5% శాతం రిజర్వేషన్లతో ఎంతో మేలు చేశారని తెలిపారు. మైనార్టీలకు అన్ని వర్గాలతో సమానంగా అన్ని సంక్షేమ పథకాలు వారికి గౌరవ,సముచిత స్థానం లభించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మైనార్టీల కార్పొరేషన్ ద్వారా ఎన్నో రుణాలు అదేవిధంగా స్వయం ఉపాధికి చేయూత లాంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాజకీయంగా వారికి అనేక అవకాశాలు కల్పిస్తుందని సూచించారు. అజారుద్దీన్ మంత్రిగా నియమించడం మైనార్టీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపిస్తుందని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు పూర్తి రాజకీయ అభివృద్ధి దిశగా భరోసా ఇస్తుందని అన్నారు. అజారుద్దీన్ మంత్రిగా క్యాబినెట్ లోకి రావడం మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన ధక్షుడని వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్.



**బోయిన్ పల్లి, అక్టోబర్ 31. (ప్రజజ్యోతి):** మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మేకల సత్తెమ్మ, సత్తయ్య యాదవ్ దంపతుల కుమారుడు మహేష్ యాదవ్,మౌనిక వివాహం వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, అంజయ్య యాదవ్, ముద్దం ఆనంద్ యాదవ్, రాజు యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, బుర్రి యాదగిరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**
**- శంషాబాద్ రాళ్లగూడా బ్రిడ్జి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్**
**- డ్రింక్ అండ్ డ్రైవ్ చెక్ పాయింట్ పరిశీలించిన ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**
**- మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందిపై కేసు నమోదు**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి)** మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం హెచ్చరించారు. శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాల్లగూడ వైపు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డు బ్రిడ్జి వద్ద డ్రంకెన్ డ్రైవ్ చెకింగ్ పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ పనికిలను శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం స్వయంగా పరిశీలించారు. డ్రింక్ అండ్ డ్రైవ్ చెకింగ్ పాయింట్ లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 20 మంది పట్టుబడ్డారు. 20 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడిపిన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న అమాయకులను ఢీకొట్టడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. అలా కాకుండా అరికట్టేందుకే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వరుసగా రెండుసార్లు పట్టుపడితే జైలు శిక్ష తప్పదు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ కారు నడిపేటప్పుడు సీటూ బెల్ట్ పెట్టుకుని కారు నడపాలన్నారు. టు వీలర్ వాహనదారులు తప్పనిసరిగా ఏమిటి ధరించాలి అన్నారు. మైనర్లకు ఎవరు వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులతోపాటు వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నాటు రుచులు అంటూ - పురుగుల రుచులు

**- తెలంగాణ నాటు రుచుల యాజమాన్యం వింత పోకడ**
**- నాణ్యత లోపంతో బిర్యానీ, కస్టమర్స్ పైన కోపం**
**- బిర్యానీలో పురుగులు వచ్చిన బిల్లు మాత్రం కట్టాల్సిందే**



**మొయినాబాద్: అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూలో గల తెలంగాణ నాటు రుచులలో పురుగులతో కూడిన బిర్యానీ గురువారం రాత్రి యెన్కెపల్లి గ్రామానికి చెందిన యువకుడు సాయి తన స్నేహితులతో కలిసి బిర్యానీ ఆర్డర్ చేయగా బిర్యానీలో దోమలు ఉండడంతో యువకులు బిర్యానీ తినకుండా వెళ్లిపోయారు, సగం తినేసి వేరే దగ్గరలో భోజనం చేయాలని అనుకున్న యువకుల దగ్గర మీరు తిన్న తినకున్న పైసలు కట్టాల్సిందిగాని యువకుల దగ్గర పైసలు తీసుకున్నారు, అసలు హోటల్లు పరిశుభ్రంగా లేవు, మున్సిపల్ అధికారులు సెనిటేషన్ అధికారులు వారంకి ఒక్కసారైనా తనిఖీలు చేయాలి, మొయినాబాద్ లో అనేక రెస్టారెంట్లు పరిశుభ్రంగా లేని హోటల్స్ చాలా ఉన్నాయి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ అసలు హోటల్స్ పై తనిఖీలు చేయడం మానేశారు, మొయినాబాద్ లో ఉన్నటువంటి హోటల్స్ ని అధికారులు తక్షణమే తనిఖీలు చేయాలి,

# హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి**
**- చేవెళ్లలో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** హక్కుల కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని భూ పోరాట కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31 వ తేదీన భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు. భారతదేశంలో ఆ రోజుల్లో కంపెనీలలో 10 గంటల పని గంటల విధానం అమలులో ఉండేది అని బాంబేలో నూలు పరిశ్రమలో వేలాదిమంది కార్మికులు చాలీచాలని జీతాలతో అధిక పనిగంటలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్న తరుణంలో 1917 వ సంవత్సరంలో రష్యాలో జరిగిన విప్లవము భారతదేశంలో దాని ప్రభావం పడింది రష్యా విప్లవ స్ఫూర్తితో భారతదేశంలో కార్మికులు రైతులు కర్షకులు సంఘటితమై ఒక కార్మిక సంఘంగా ఏర్పడాలి అని లాలాలజపతిరాయ్ అధ్యక్షతన 1920 అక్టోబర్ 31 వ తేదీన ముంబైలో ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఒకపక్క స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గం పాలుపంచుకుంటూ కార్మిక హక్కులకు సాధనకై పోరాటం చేస్తూ స్వాతంత్రం రాక పూర్వమే 44 రకాల కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని ఎనిమిది గంటల పని విధానము సాధించడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడులు పెరిగాయని కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారి శక్తులకు కొమ్ము కాస్తూ 44 రకాల చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను తొలగించి వాటి స్థానంలో 12 గంటల పని దినాలను తీసుకు వచ్చాడని భవిష్యత్తులో కార్మిక వర్గం తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెబుతుందని తెలిపారు. కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రాటివిటీ మొదలగు సౌకర్యాలను యాజమాన్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం అంతా సంఘటితం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ ఏఐటీయూసీ నాయకులు శౌరీలు బాబు, పెంటయ్య, సత్తయ్య, సుధాకర్ గౌడ్ నరసయ్య, అంజమ్మ, వెంకటమ్మ హసన్, శ్రీను, షాబాదు నర్సింలు, జయమ్మ, స్వరూప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇండ్లు



**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది. అందులో భాగంగా 8మంది లబ్ధిదారులు వారి ఇండ్లకు స్లాబులు వేసుకొగా శుక్రవారం 9వ ఇల్లు కొప్పు సుజాత యాదయ్య,తమ్మ ఇంటికిస్లాబ్ పనులను ప్రారంభించడం జరిగింది. అలాగే చింతపల్లి మల్లమ్మ తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ముగ్గు పోసి శంకుస్థాపన చేసారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,ఏమిరెడ్డి రంగారెడ్డి,కాడిగ చంద్రకుమార్,కాలూరి నరసింహ,కొప్పు యాదయ్య,దుర్గపురం రఘు,తాహెర్,కాగుల కుమార్ యాదవ్,కడారి పర్వతాలు యాదవ్,కళ్యాణ్ కర్ ప్రేమోజీ,కొప్పు వెంకటయ్య,దేశం రఘు,కృష్ణయ్య,నరేష్,రవి తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ ఉప్పల అఖిల్ జన్మదిన వేడుకలు

**- పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ నేతలు**

**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ యొక్కతనయుడు డాక్టర్ ఉప్పల అఖిల్ జన్మదిన వేడుకలు తలకొండపల్లిలో స్థానిక నాయకుల అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు,యవకులు హాజరయ్యారు. తలకొండపల్లి మండల కేంద్రంలో అఖిల్ జన్మదినం పురస్కరించుకొని అభిమానులు,కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేయించా రు. అనంతరం నాయకులు,యువకులు శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తండ్రికి తగ్గ తనయుడంటు సేవలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఉప్పల అఖిల్ అని కొనియాడారు. గతంలో ఆయన నిరుపేదలకు తన స్వంత వ్యయంతో తలకొండపల్లి మండలానికి 108 అంబులెన్స్ వాహనాన్ని అందించి తన సేవా భావాన్ని చాటుకున్నారనీ నాయకులు పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో కరోనా వచ్చిన పేషెంట్లకు బరోస కల్పిస్తూ.. 1400పైగా కిట్లను ప్రజలకు అందించిన యవజన నేతగా అఖిల్ అందరికీ ఆదర్శంమన్నారు. కల్వకుర్తిలో నిరుపేదల కోసం తన తండ్రి సహకారంతో గ్రామ గ్రామాన ఎన్నో ఉచిత క్యాంపులు ఎర్పాటు చేసి నిరుపేదలకు ఆరోగ్యంపై ఆయన బరోసనిచ్చారన్నారు. తన తండ్రి చేస్తున్న సేవలకు ఆయన ప్రతి నిత్యం చేదోడుగా ఉంటూ ట్రస్ట్ యొక్క సేవలను ప్రజలకు మరింత ఉధృతం చేసే దిశలో అఖిల్ సేవలు మరువలేనివని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగల్ విండో డైరెక్టర్ కటికెల శేఖర్ యాదవ్,నాయకులు శేఖర్ యాదవ్,కటికెల యాదయ్య,డాక్టర్ రవి,శ్రీశైలం యాదవ్,దశరథం ,ఈశ్వర్,వెంకటయ్య,పోతుగంటి మల్లేష్,అంజయ్య,రవి,కొర్ర కృష్ణ,ఇమ్రాన్,శ్రీను,లక్ష్మణ్ నాయక్,బుచ్చిబాబు,జంగయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు ఇందిరా గాంధీ వర్ధంతి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి మరియు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రినాథ్ అధ్యర్యంలో కర్మంఘాట్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల వెంకట్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ఎడ్ల లక్ష్మణ్ యాదవ్వెంకటేష్ గౌని అనసూయ గౌడ్ భార్గవ్ చారీ బాలకృష్ణ గుప్తా రవీందర్ రెడ్డి శ్రీనిధి కాలనీ వెంకట్ రెడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చంపాపేట్ డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ఉదయ నగర్ కాలనీ పద్మా నగర్ కాలనీలకు కలిపి 4 కోట్ల 69 లక్షల 50వేల రూపాయల అభివృద్ధి పనులను వేగవంతం చేసింది ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కిగౌడ్ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు కావాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి వెంటనే ఈ యొక్క నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగింది ఈ యొక్క అభివృద్ధి పనులను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ గారికి ఉదయ నగర్ కాలనీ పద్మా నగర్ కాలనీ వాసులందరి తరఫున ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఈపూర్ బద్రీనాథ్ మాజీ వార్డ్ మెంబర్ ఆల వెంకట రెడ్డి లక్ష్మణ్ యాదవ్ భార్గవ చారి గడ్డ వెంకటేష్ గౌని అనసూయ గౌడ్ గోపాల్ ముదిరాజ్ బాలకృష్ణ గుప్త పద్మ నగర కాలనీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జోరుగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా తలకొండపల్లి నేతలు**

**-ప్రచారంలో పాల్గొన్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదేశాల మేరకు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతబ్ది టౌన్ షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్‌లోని బూత్ నెంబర్ 224 వెంకటగిరి కాలనీ యూసుఫ్ గూడలో శుక్రవారం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి,పార్టీ పెద్దలు,యువజన నాయకులతో కలిసి డోర్ టూ డోర్ తిరిగి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పతకాలను ప్రజలకు వివరిస్తూ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నవీన్ కుమార్ యాదవ్‌కుఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి,అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి,దేవుని పడకల్ తాజామాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం,పడకల్ గ్రామ ఎంపీటీసీ జోగు రమేష్,చిప్పనుంతల తాజా మాజీ సర్పంచ్ బండి రఘుపతి,తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిడుదవెళ్ళి తిరుపతి,రబ్బాని,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్‌లో రన్ ఫర్ యూనిటీ



**మోమిన్ పేట్ అక్టోబర్31 (ప్రజా జ్యోతి )** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మోమిన్ పెట్ మండలంలో శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎస్సై అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్సై అరవింద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు .రన్ ఫర్ యూనిటి వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం, మండల నాయకులు వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# రాజేంద్రనగర్, బాలపూర్ లో 111 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**మైలార్దేవుపల్లి శాస్త్రి పురంలో 976 గజాల పార్క్‌స్థలం కబ్జాకు విముక్తి**

**బాలాపూర్ మండలంలో 1.28 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాల నుంచి విముక్తి**

**ఫెన్సింగ్ వేసి బోర్డులు ఏర్పాటు చేసిన హైడ్రా అధికారులు**

**హర్షం వ్యక్తం చేసిన స్థానికులు, హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు**









**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, బాలాపూర్ మండలాల్లో 976 గజాల పార్కుతో పాటు 1.28 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. వీటి విలువ రూ. 111 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మైలార్‌దేవుపల్లి విలేజ్‌లోని శాస్త్రీపురం కాలనీలో 976 గజాల పార్కు స్థలం చుట్టూ గతంలో మున్సిపల్ అధికారులు ఫెన్సింగ్ వేసింది. తప్పుడు డాక్యుమెంట్లతో కొంతమంది పార్కుస్థలాన్ని కబ్జా చేస్తున్నారని అక్కడి నివాసితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా చర్యలు తీసుకుంది. 1996లో వేసిన హుడా లే ఔట్‌లో పార్కుస్థలం కబ్జా అయ్యిందని ఫిర్యాదు చేయగా.. వెంటనే స్పందించి ఆ స్థలాన్ని హైడ్రా కాపాడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాలాపూర్ మండలం జిల్లెలుగూడ విలేజ్‌లో సర్వే నంబరు 76లోని 1.28 ఎకరాల ప్రభుత్వ భూమిలో కూడా ఆక్రమణలను హైడ్రా గురువారం తొలగించింది. కొంతమంది ఫేక్ పట్టాలు సృష్టించి ప్లాట్లుగా విక్రయించడంతో పాటు.. .ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ హైడ్రా కు ఫిర్యాదు అందగానే ఈ చర్యలు తీసుకుంది. పార్కుతో పాటు.. ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రాధికారులు ఫెన్సింగ్ వేశారు.

# ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ. శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ దత్తు నాయక్



**మహేశ్వరం, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం మంకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు అధ్యక్షత తన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ హాజరై మాట్లాడుత ూ ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న బాంబే మహానగరంలో లాలాజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, నారాయణమల్హర్, జోషి,దివాన్ చవాన్ లాల్, జోసఫ్, బాపిస్ట వీరి నాయకత్వన భారతదేశంలో ఏఐటియుసి స్థాపించబడిందని అన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వతంత్ర పోరాటాల్లోనూ అనేక సంస్థల్లో జరిగిన పోరాటంలోనూ కార్మికులకాన్ని ఏకం చేసి కదిలించింది. 106 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో శ్రామిక వర్గానికి ఏఐటియుసి భరోసాగా నిలిచిందని అన్నారు. కార్మికుల పక్షాన ఏఐటియుసి చేపట్టిన పోరాట ఉద్యమాలతోనే అనేక హక్కులు సాధించబడ్డాయి అని కార్మిక శ్రేయస్సు కోసం స్వతంత్రం కోసం ఈరోచిత పోరాటాలు సాగించిన చరిత్ర ఈ సంఘానికి మాత్రమే ఉంది. రోజుకు 20 గంటల పని నీ ఎనిమిది గంటలకు తగ్గించాలని వారంలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలని పోరాటం చేసింది ఏఐటియుసి, అమెరికా చికాగో నగరంలో చిందించిన ఎర్రటి రక్తం వచ్చింది ఈ ఎర్ర జెండా, ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిచ్చింది. కార్మిక హక్కుల సాధనకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన సంఘం భారతదేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో, ప్రైవేటు రంగ సంస్థలలో కార్మికుల హక్కులకై పోరాటం చేసింది అని అన్నారు. నేడు పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ వాళ్ళకు దారాదత్తం చేస్తూ అనేక త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం ప్రతి కార్మికుడి పై ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, అసంఘటిత కార్మికుల భద్రత సామాజిక న్యాయం కోసం కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ పాలకుల అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమ బాట చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు పి దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ యాదగిరి, బ్రహ్మచారి , శివ నరసింహ సాయి కిషోర్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్స్ అథ్లేటిక్ పోటిలో అందరు పాల్గొని విజయవంతం చేయాలి'

**-మాస్టర్స్ అథ్లేటిక్ అసోషియేషన్ అధ్యక్షులు కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొరంగపల్లి అశోక్,**

**ధారూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)**మాస్టర్స్ అథ్లేటిక్ అసోషియేషన్-వికారాబాద్ జిల్లా అధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లేటిక్ పోటీలలో ఆసక్తిగల అథ్లేట్స్ 30 సం?ల నుండి 90 సం?ల వయస్సు గల మహిళలు, మరియు పురుషులకు నిర్వహించే ఈవెంట్లలో అందరు పాల్గొనాలని మాస్టర్స్ అథ్లేటిక్ అసోషియేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్,మాస్టర్స్ అథ్లేటిక్ అసోసియోషన్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొరంగపల్లి అశోక్,తెలిపారు. ఇందులో వయసు 30,నుండి90 సంవత్సరాల వరకురన్స్ 100 మీ, 200మీ, 400మీ, 800 మీ,1500 మీ మరియు 5 కి. మీ. రన్నింగ్ ఉంటుందని అలాగే నడక(వాకింగ్) 5కి. మీ. త్రోస్ : హ్యామర్ త్రో,దిస్కస్ త్రో,షాట్ పుట్,జావెలిన్ త్రో, జంప్స్,లాంగ్ జంప్,ట్రిపుల్ జంప్. ఉంటాయని తేది:02-11-2025.సమయం: ఉ?6 గంటలకు ప్రారంభం.స్థల%శీ%:శ్రీ అనంత పద్మనాభ కాలేజీ మైధనంలో నిర్వహించబడునని అందరు పాల్గొని కార్యక్రమాని విజయ వంతం చేయాలనీ వారు కోరారు.





# భరతఖండాన్ని ఏకం చేసిన మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్

## - వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)** రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు భారతదేశ మొదటి ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు యువకులు వివిధ కాలనీవాసులు సంఘాల సభ్యులు సుమారు 200 మంది పాల్గొనగా వివేకానంద పార్కునుండి హనుమాన్ టెంపుల్, లోటస్ ల్యాప్ స్కూల్ ,పోస్ట్ ఆఫీస్,రెడ్ ట్యాంక్ మీదుగా తిరిగి వివేకానంద పార్కువరకురన్ ఫర్ యూనిటీ బ్యానర్ ప్రదర్శిస్తూ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వివేకానంద పార్కు లో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడిగా కాకుండా సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టిగా కృషిచేసి సఫలీకృతులయ్యారన్నారు. స్వాతంత్ర్య అనంతరం ఈ విజయం ఆయనపై ప్రజాదారణకు మూలస్తంభంగా నిలిచిందన్నారు. నేటికీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను భారత్ ను ఏకం చేసిన వ్యక్తిగా గుర్తించుకుంటారన్నారు. ఇన్స్పెక్టర్ రాజేష్,వింగ్ ఇన్స్పెక్టర్లు కృష్ణంరాజు, నాగాచారి,సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్, అనిల్, రవి నాయక్, గౌతమ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అయాజ్ అహ్మద్ ఖాన్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)**: జూబ్లీహిల్స్ లోని రహీమత్ నగర్ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రచారము చేసిన మైనార్టీ వైస్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా అయాజ్ అహ్మద్ ఖాన్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రహీమత్ నగర్ లో మైనార్టీ నాయకులు గడప గడప ప్రచార కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పేద ప్రజలకు సన్న బియ్యం, దారిద్రరేఖ దిగువన ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, తదితర పథకాలతో కాంగ్రెస్ ముందంజ ఉందని ఆయాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఓటరు పాలుపంచుకోవాలి అని అన్నారు. అందుకే అంతా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది అని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి,సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైన పాత్ర ఉంది. ప్రతి ఓటు విలువైనదని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.డి హబీబ్ జానీ, ఎండి. హమీద్, షేక్ పయాజ్, మైనార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం

## -ధారూర్ సీఐ రఘురాములు, ధారూర్ ఎస్ఐ,రాఘవేందర్,

**ధారూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో ధారూర్ సిఐ, రఘురాములు రాములు,ధారూర్ ఎస్ఐ, రాఘవేందర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధారూర్ సిఐ, రఘు రాములు మాట్లాడుతూ.....దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని,ఆయన ఆలోచనలు,స్ఫూర్తి నేటి యువ తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని యావత్ భారత వనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. అనంతరం ధారూర్ ఎస్ఐ, రాఘవేందర్,మాట్లాడుతూ......భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని 'జాతీయ ఐక్యతా దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయని స్వాతంత్ర్యం తరువాత,సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో దార్శనికత,సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి,భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నామని అన్నారు. యువతరం ఆయన ఆశయాలను,దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలని. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ,అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, యువతి,యువకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




# అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏసిపి కాశిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ గౌరవనీయులు సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు, శుక్రవారం ఉదయం 11 గంటలకు, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని 04 పోలీస్ స్టేషన్లు కలిసి మిత్ర బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రళవి గార్డెన్, చింతలకుంట వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది సివిల్ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుం టూ సమాజానికి సేవ చేయడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారుఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు:ఏసిపి కాశిరెడ్డి వ-నస్థలిపురం. టి మహేష్,ఇన్స్పెక్టర్, బి రాజేష్, ఇన్స్పెక్టర్, అశోక్ రెడ్డి ఇన్స్పెక్టర్, అబ్దుల్లాపూర్ నాగరాజు, ఇన్స్పెక్టర్,హయత్నగర్. శంకర్, ఇన్స్పెక్టర్,మీర్పేట్. డివిజన్ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది. ఈ సందర్భంగా అధికారులు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర సేవలో భాగస్వాములు అయ్యారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దాల్సింది ఉపాధ్యాయులే ఎంపీడీవో సృజన సాహిత్య



**మోమిన్ పేట్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల ను భారీ భవిష్యత్తు ను తీర్చి దిద్దాల్సింది ఉపాధ్యాయులేనని ఎంపీడీవో సృజన సాహిత్య అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ స్కూల్లో యు డైస్ ప్లస్ పాంపై అవగాహన సదస్సు ఎంఈఓ మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు . చిన్నతనంలో చదువుకున్న విద్య ను మర్చిపోలేరని ఆమె పేర్కొన్నారు శ్రద్ధగా చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు విద్యార్థులు శ్రద్ధగా చదువుకున్నప్పుడే అంచలంచలుగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగాలు సంపాదించే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు విద్యార్థులు మంచిగా చదువుకున్నప్పుడే ఉద్యోగం సంపాదించినప్పుడే తల్లిదండ్రులకు సంతోషం కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అజారుద్దీన్ కు మంత్రిగా అవకాశం ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన సీనియర్ నాయకులు దావూద్,



**ధారూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)** రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇతర కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ధారూర్ మండల సీనియర్ నాయకులు దావూద్ హర్షం వ్యక్తం చేశారు,మైనార్టీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.